అధ్యాపకునికి ఇన్నోవేటివ్ విశిష్ట పురస్కారం

విశాలాంధ్ర - గొలుగొండ: దేశవ్యాప్తంగా ఇండియన్ స్కూల్ ఇన్నోవేటివ్ సంస్థ అందించే విశిష్ట పురస్కారానికి కృష్ణదేవి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజీ అధ్యాపకులు అంకంరెడ్డి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. విద్య రంగంలో దేశవ్యాప్తంగా విశిష్ట సేవలు అందిస్తున్న వారికి ఇన్నోవేటివ్ ఇండియన్ స్కూల్ 50 మందిని ఎంపిక చేయడంతో అందులో జువాలజీ అధ్యాపకులు శ్రీనివాసరావు ఉన్నారు. ఈ పురస్కారాన్ని సెప్టెంబర్ 15న జైపూర్‌లో ఇన్నోవేటివ్ ఇండియన్ స్కూల్ అవార్డ్స్ అందజేయడం జరుగు తుంది. దీంతో అధ్యాపకులు అంకుల్ రెడ్డి శ్రీనివాసరావును కళాశాల తోటి అధ్యాపకులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర అనకాపల్లి

పేజి నెం. 6

ఆదివారం 1, సెప్టెంబర్ 2024

రాష్ట్రంలో ఒక రోజు ముందుగానే పింఛన్ల పండగ

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకటవ తేదీ కంటే ముందుగా ఒకరోజు పింఛన్లు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పట్టణంలోని బృందావనం కాలనీలో ఉన్న దుర్గాలమ్మ చెట్టు ఆలయాన్ని దర్శించుకున్న ఆమె అనంతరం ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 1వ తేదీ ఆదివారం రావడంతో పింఛన్లు పంపిణీలో అధికారులు ఇబ్బంది పడకుండా పింఛన్లు ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల కోసం ఎదురుచూసే లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పింఛను అందజేయడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు. తనను కమాండ్ కంట్రోల్ రూమ్ కి వెళ్లి పరిస్థితులు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చెప్పినట్టు తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారిని రక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు హోం మంత్రి అనిత తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గెడ్డం బుజ్జి, టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, కంకిపాటి వెంకటేశ్వరరావు, యాళ్ల వరహాల బాబు, చించలకు ప్రదీప్, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, మల్లపురెడ్డి రమాకుమారి, చింతకాయల రాంబాబు, యాళ్ళ సురేష్, యాళ్ల సన్న బాబు, పల్లా విలియం కేరి, గెడ్డం చైతన్య, జూరెడ్డి ప్రసాద్, జగ్గన్న దొర, పల్లి దుర్గారావు, రాజాన ఆది, ఆచంట దొర, సూరా సుబ్రహ్మణ్యం, గొల్లపల్లి నాగు, ఇంజరపు సూరిబాబు, నారపరెడ్డి పద్మావతి, ముంజులూరి దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను, దేవాది మంగాదేవి, గీసాల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద పంపిణీ చేసే పింఛన్లను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ స్వయంగా పంపిణీ చేశారు. సబ్బవరం మండలం, బాటజంగాల పాలెం సచివాలయ పరిధిలో గల కందూరి దేవుడమ్మకి వితంతు పెన్షన్ రూ.4,000/-ను, పొన్న గంగరాజికు వితంతు పెన్షన్ రూ.4,000/- శనివారం ఉదయం 6-00 గంటలకే జిల్లా కలెక్టర్

విజయ క్రిష్ణన్ స్వయంగా పంపిణీ చేశారు. అదేవిధంగా నకిరిబోయిన హేమంత్ కుమార్‌కు వికలాంగుల పెన్షన్ కింద రూ.6,000/-లను, పొన్నా సత్యనారాయణకు వికలాంగుల పెన్షన్ కింద రూ.6,000/-లను, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ స్వయంగా పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లాలో ఒకరోజు ముందుగానే ఉదయం 6-00 గంటల నుండి ఇంటింటికి వెళ్లి ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. జోరు వర్షాలను సైతం లెక్క చేయక ఈ రోజు ఉదయం 11:15 గంటల కల్లా జిల్లావ్యాప్తంగా 2,27,395 మంది లబ్ధిదారులకు మొత్తం నగదు రూ.93 కోట్ల 69 లక్షల 29 వేలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచిదేవి, ఎంపీడీవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ చేతుల మీదుగా మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ సామాజిక ఫించన్లు

పంపిణీ చేశారు. గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సామాజిక ఫించన్లు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే, ఎం.పి.లు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం లోని ఫించను లబ్ధిదారులతో ఎం.పి. ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జోరుగా పెన్షన్లను పంపిణీ చేశారని మాజీ శాసన మండలి సభ్యులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' ఒక రోజు ముందుగానే అంటే ఈ నెల 31నే కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోందని, వేకువజాము నుంచే జిల్లావ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ ప్రారంభమైందని మొత్తం 64,61,485 పెన్షన్ లబ్దిదారులకు రూ.2729.86 కోట్లను కూటమి సర్కార్ పంపిణీ చేయనుందని, ఉద్యోగుల సెలవుకు భంగం కలగకుండా, పెన్షన్‌దారులకు నగదు అందడం కోసం ఒకరోజు ఆలస్యం కాకుండా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారని, భారీ వర్షాల కారణంగా చాలా ప్రాంతాలు జలమయమయ్యాయని, తుఫాను ప్రభావిత కారణంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారని, ఎటువంటి ఆస్తి, ప్రాణం నష్టం లేకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి పాత 14వ వార్డు నెయ్యిని వీధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం రేబాక ఈశ్వర అప్పారావు, శ్రీకాకుళం గణపతి, రేబాక లోవరాజు, చింతపల్లి కృష్ణ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ భారీ వర్షంలోనూ కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, మునగపాక గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటకోట శ్రీరామ్ మూర్తి గారు, ఆదారి పృథ్వీ, రంగాల అనిల్, బీల లక్ష్మణరావు,రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, తిమ్మ రాజుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సాయి కృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, ఎక్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరిశెట్టి శ్రీనివాస్ , తిమ్మరాజు పేట మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము , తిమ్మరాజు పేట గ్రామ పార్టీ అధ్యక్షులు బివి నాయుడు ఈ పెన్షన్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల సమస్యలపై మంత్రి లోకేష్‌కు వినతి

విశాలాంధ్ర - నర్సీపట్నం: సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ సీపీఎస్ఈఏ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గాడి సూర్యప్రకాష్ మానవ వనరుల శాఖా మాత్యులు నారా లోకేష్‌ను విశాఖపట్నంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. మంత్రి లోకేశ్ స్పందించి మీ సమస్యకు మంచి పరిష్కారం చూపెడతామని హామీ ఇచ్చారన్నారు.

ఎస్ఐగా రామారావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో గొలుగొండ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వి.రామారావు శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల ముందు వచ్చిన ఎస్ఐ కృష్ణారావు బదిలీపై వెళ్లడంతో విశాఖపట్నం నుండి బదిలీపై గొలుగొండకు ఎస్సై వి.రామారావు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా అన్ని రికార్డులను తమ వెంట ఉంచుకొని ప్రయాణాలు సాగించాలని సూచించారు.

నీటి నిల్వ ఉన్న చోట్ల గంబూషియా చేపలు విడుదల

విశాలాంధ్ర - గొలుగొండ: ఉధృతంగా ఉన్న దోమల నివారణకు గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యాం కుమార్ చెరువులు నీటి గుంతలు ఉన్న ప్రాంతాల్లో గంబూషియా చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఈ గంబుషియా చేప పిల్లలు దోమల నుండి విడుదలయ్యే లార్వా గుడ్లను తినడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా అరికట్టవచ్చునని డాక్టర్ శ్యాం కుమార్ తెలిపారు. దోమలు నియంత్రించినప్పుడు ప్రజలంతా ఆరోగ్యాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, సూపర్వైజర్, ఎంఎల్‌హెచ్‌ఓ, ఏఎన్ఎం ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: మండలంలోని తానాం పంచాయతీలో దోమల నివారణలో భాగంగా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో శనివారం గంబూషియా చేపలను వదిలారు. మాజీ జెడ్పిటిసి పైల జగన్నాధరావు, అనకాపల్లి మార్కెటింగ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ చేతుల మీదుగా గంబుషియా రకం చేప పిల్లలను విడిచి పెట్టారు. ఈ చేపల వలన దోమల గుడ్లు, వాటి పిల్లలను నిర్మూలించడంతో వాటి వ్యాప్తి తగ్గుముఖం పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ లక్ష్మి వసంతరావు, వార్డు మెంబర్లు రొంగల అప్పారావు, రొంగలి సన్యాసిరావు, సచివాలయ ఏఎన్ఎం ఇతర ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం డిగ్రీ కళాశాలను స్పీకర్ పరిశీలన

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం డిగ్రీ కళాశాలను శనివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కాలేజీకి సంబంధించిన విద్యా బోధన, ఇతర అవసరాలపై ప్రిన్సిపాల్ రాజును ఆరా తీశారు. విద్యార్థినిల కోసం నిలిచిపోయిన టాయిలెట్లను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. పర్యటనలో భాగంగా, స్పీకర్ మొక్కలు నాటారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు జిమ్‌ను అందు బాటులోకి తీసుకురావడం కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారు. నిరుప యోగంగా ఉన్న సైకిల్ స్టాండ్‌ను కొత్త రేకులు వేసి మరమ్మతులు చేయి స్తానని కూడా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజు కంప్యూటర్లు, పోడియం, ఫర్నిచర్, మైక్ సెట్ వంటి సదుపాయాలపై అవసరాన్ని స్పీకర్‌కు తెలియజేసారు. ప్రిన్సిపల్ అడిగిన సదుపాయాలు వీలైనంత త్వరగా కాలేజీకి అందుబాటులోకి తీసుకొస్తామని వారికి తెలిపారు.

31.2 సెంటీమీటర్లు వర్షం నమోదు

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎటువంటి నష్టం కలగలేదని శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 31.2 వర్షం నమోదు అయినట్లు తహశీల్దార్ అంబేద్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ పంట నష్టం గానీ ఆస్తి నష్టం కలగలేదన్నారు. గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

మాకవరపాలెం ఎస్సైగా దామోదర్ నాయుడు

విశాలాంధ్ర - మాకవరపాలెం :శనివారం మాకవరపాలెం ఎస్సైగా దామోదరనాయుడు బాధ్యతలు స్వీకరించారు. వడ్డాది మాడుగుల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాయుడును బదిలీలో భాగంగా మాకవరపాలెం ఎస్సైగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

ఉపాధ్యాయిని పదవీ విరమణ

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేసిన నిష్టల లక్ష్మీ కాంతం శనివారం గౌరవ పదవి విరమణ పొందారు. జెడ్.పి. గర్ల్స్ హైస్కూల్‌లో సోషల్ టీచరుగా పని చేసిన లక్ష్మి కాంతంకు, హెచ్.ఎం. ఐ.వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో పదవీ విరమణ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు, వైస్ చైర్ పర్సన్ పిల్లి నాగమణి, నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ రోడ్డులో వామపక్షాల వినూత్న నిరసన

విశాలాంధ్ర - రావికమతం: వామపక్షాల ఆధ్వర్యంలో కొత్తకోట హైస్కూల్ ఎదురుగా ఉన్న బిఎన్ రోడ్డులో శనివారం సిపిఐ, సిపిఎం నాయకులు గొయ్యిలో చేపలు పట్టి మొక్కలు నాటి వినూత్నంగా ఆందోళన చేపట్టారు. కొత్తకోట హైస్కూల్ బి.ఎన్ రోడ్డు వద్ద సీపీఐ, సీపీఎం, ఆదివాసి సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. రోలుగుంట, బుచ్చయ్యపేట మండలాల్లో రేపు నుంచి ఆందోళన కొనసాగిస్తామన్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, స్థానిక శాసనసభ్యులు గెలిచిన వెంటనే మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చిన నేటికి వంద రోజులు అవుతున్నా కనీసం గోతులు కూడా కప్పలేదని గర్భిణీలు బస్సులో ప్రయాణం చేయాలంటే మార్గం మధ్యలో ప్రసవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు బిఎన్‌రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోతే ఇతర వామపక్షాలతో బందు నిర్వహించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు, సిపిఐ మండల కార్యదర్శి జోగి రాజు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు గేమిల వాసు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర - కే.కోటపాడు: గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు రైతులుకు ఎంతో ఉపయోగకరమని, వరి పొలాల్లో పుష్కలంగా నీరు చేరిందని వ్యవసాయ సహాయ సంచాలకులు వి.రవీంద్ర అన్నారు. శనివారం ఈ మండలం వారాడ, వి.సంతపాలెం గ్రామాల్లో వరి పొలాలను పరిశీలించారు. ఇప్పటివరకు ఎటువంటి పంట నష్టం లేదని, పంటపొలాలు బాగున్నాయని అన్నారు. ఇకపై అధిక వర్షాలు కురిస్తే రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పల్లపు ప్రాంతాల్లో ఉన్న వరి పంటలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చిన్నచిన్న నీటి కాలువలు తీసుకుని అదనపు నీటిని బయటకు పంపాలన్నారు. అధిక వర్షాల వల్ల ఎక్కడైనా పంట నష్టం సంభవిస్తే గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలన్నారు. అలాగే వ్యవసాయ సిబ్బంది రైతులుకు అందుబాటులో ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు ఆయన వెంట వ్యవసాయాధికారి సోమశేఖర్, స్నేహ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థితిలో గృహాలు, ప్రాణాపాయ స్థితిలో ప్రజలు

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో శిథిల స్థితికి చేరుకున్న ఇళ్లు, కట్టడాలు ప్రమాద స్థితికి చేరుకున్నాయని, వీటి కారణంగా చుట్టుప్రక్కల వారికి ఏ సమయంలోనైనా ప్రాణాపాయ స్థితి వుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో లక్కవరం గ్రామంలో సింహాద్రి అప్పన్న గుడి వద్ద ఉన్న వీధిలో కిల్లాడ ధర్మారావు ఇళ్లు శిథిల స్థితికి చేరుకుందని, దీన్ని నిర్మించి 30 ఏళ్లు దాటుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. శిథిలావస్థకి చేరుకున్న ఇళ్లు, కట్టడాలపై అధికారులు పదేపదే విన్నవించినా, ఎటువంటి చర్యలు తీసుకో లేదని, ఆయా ఇంటి యజమానులు శ్రద్ధ తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఈ నిర్మాణాలు కూలితే చుట్టుపక్కల ఉన్న 20 మందికి పైగా ప్రజలకు ప్రాణహాని ఉందని, ఇంటికి ఆనుకొని ఎలక్ట్రికల్ స్తంభం కూడా ఉందని తెలిపారు. ఈ వర్షాలకు ఇల్లు కూలిపోవడం జరుగుతుందని భయంతో చుట్టుపక్కల ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని ఉన్నతాధికారులను వారు కోరుతున్నారు.



పింఛన్లు పంపిణీ ఆలస్యంపై డీఆర్డీఏ పీడీ అసహనం

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో వివిధ గ్రామాలలో శనివారం ఉదయం 8:30 గంటల వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాకపోవడంపై డిఆర్డిఏ పిడి కె.సచిదేవి అసహనం వ్యక్తం చేశారు. పెన్షన్లు పంపిణీ పరిరక్షణకు మండల పరిషత్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పంపిణీ కోసం నియమించిన 189 మంది సిబ్బంది గాను 6 గురు ఉద్యోగులు ఉదయం 8.30 అయినా పెన్షన్లు పంపిణీ ప్రారంభం చేయలేదని గుర్తించారు. ఈ సిబ్బందికి సంబంధించిన శాఖ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆలస్యానికి కారణం తెలియజేయాలని ఆదేశించారు. ఆమె సమీక్షలో పాల్గొన్న సమయానికి మండ లంలో 50 శాతం పెన్షన్‌ల పంపిణీ పూర్తయిందని ఎండిఓ వెంకన్న బాబు తెలియజేశారు.

జిల్లాలో కమాండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రెవెన్యూ డివిజినల్ అధికారి, అనకాపల్లి, నర్సీపట్నం కార్యాలయాలలో కూడా కమాండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ల ద్వారా సహాయం పొందవచ్చు అని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08924-226599, 08924-222888కు, రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9491998293, రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సీపట్నం కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7075356563లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చరల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్, ఈ.ఓ.ను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం బి.ఎన్. ప్రధాన రహదారిలో స్వయంభూ వినాయకుని గుడి ఎదురుగా ఉన్న ఓ నిరుపేద ఇంటిని కూల్చివేసిన పంచాయతీ టి.డి.పి. మాజీ ఉప సర్పంచ్ మారిశెట్టి సాగర్, ఈ.ఓ. నారాయణరావులను తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏ.పి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, అనుబంధ ప్రజా మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు వారు శనివారం మీడియాతో మాట్లాడుతూ అధికారులు, రియల్ ఎస్టేట్ మాఫియా పోలీసులతో కలిసి ఇటీవల జెసిబిలతో నేల కూల్చి, నిరుపేద కుటుంబాన్ని రోడ్డుపాల్జేయడం అన్యాయమని అన్నారు. న్యాయం కోసం పోరాడుతున్న పేదలను, అకారణంగా కూలిన బ్రతుకుల న్యాయమైన పోరాటానికి ఇప్పటికే జనసేన, బి.జె.పి వంటి రాజకీయ పార్టీలు తమ మద్దతు ఇచ్చాయని తెలిపారు. పేదలు నివాసాలను స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అండదండలతో మాజీ ఉప సర్పంచ్ సాగర్, అధికారులు కూల్చిన సంఘటన పట్ల ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల ఇంట్లో నివసిస్తున్న పలువురు స్త్రీలను, దివ్యాంగులను, వృద్ధులను లెక్కచేయకుండా వారిని కొట్టి బయటికి తీసుకొచ్చి, ఆ ఇంటిని పడగొట్టిన సంఘటన దురదృష్టం అన్నారు. అక్కడ పరిస్థితి చుసిన తరువాత వారికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలియజేసారు. అలాగే దీనికి సంబంధించి న్యాయం జరిగే వరకు భారత కమ్యునిస్టు పార్టీ అనుబంధ ప్రజా మహిళా సంఘాలు బాధితులకు అండగా ఉంటామని తెలిపారు.

ప్రమాద బాధితులకు వైసీపీ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - యస్.రాయవరం: కొద్ది రోజుల క్రితం అచ్యుతాపురం ఎస్. సి. జెడ్ లో ఒక కెమికల్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన బాధితులకు వైసీపీ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని దార్లపూడి గ్రామానికి చెందిన జవ్వాది చిరంజీవి, బంగారమ్మ పాలెం గ్రామానికి చెందిన పూసర్ల వెంకట సాయిలు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మాజీ సీఎం వైసీపీ అధినేత వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం శాసన మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ బృందం బాధిత కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున చెక్కు లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ ప్రమాద సంఘటన తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి పార్టీ తరఫున బాధితులను ఆదుకోవాలని మానవీయ కోణంలో వారి కుటుంబాలకు ఈ సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కంబాల జోగులు, కరణం ధర్మశ్రీ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, జడ్పీటీసి కాకర దేవి, మండల వైసీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు వైసీపీ నాయకులు చిక్కాల రామారావు, కొణతాల శ్రీనివాసరావు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, మధు వర్మమాతా గురునాథరావు, అద్దేపల్లి నూకి నాయుడు, శ్రీపతి రాజు,శీరం నరసింహమూర్తి, ధనిశెట్టి బాబురావు, ఎంపీ టీసీలు, సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రుల ఉత్సవ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలోని చరిత్ర ప్రసిద్ధి చెందిన స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో ఒక్కటైన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవ పోస్టర్లను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్

.ఎస్.రాజు చేతుల మీదుగా శనివారం ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్త సులభుడైన మహా గణపతి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన ఇక్కడి గణపతిని భక్తులు, ప్రజలు కార్యసిద్ధి గణపతిగా నిత్య అర్చనలు, దర్శనాలు ఇక్కడి నమ్మకం అని తెలిపారు. స్వయం భూ విఘ్నేశ్వర ఆలయంలో సెప్టెంబర్ 7 నుండి 15 వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఉత్సవ కమిటీ చైర్మన్ పసుమర్తి సాంబశివరావు, అర్చకులు కొడమంచిలి వెంకటరావు, చలపతిరావు మరియు ఉత్సవ సభ్యులు గునూరు పెదబాబు, చేకూరి రాజు, సిరిపురపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో ఫించన్ల పండగ

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలంలో ఎన్టీఆర్

సామాజిక ఫించను పంపిణీ కార్యక్రమం శనివారం వేకువజాము నుండే ప్రారంభం అయింది. స్థానిక బానయ్య కోనేరు వద్ద తెల్లవారుజామున 6 గంటల నుంచి ఫించను పంపిణీ ప్రారంభించారు. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా చోడవరం శాసన సభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్ రాజు ఆదేశాల మేరకు స్థానిక వార్డు మెంబరు నేమాల ధనలక్ష్మి హరి ఆధ్వర్యంలో ఫించను పంపిని కార్యక్రమంలో పాల్గొని ఫించనులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కే.కోలని స్కూల్ కమిటీ చైర్మన్ నేమాల హరి, ఎంపీటీసీ, నాయుడు, మాజీ ఎంపీటీసీ పొట్నూరు మణితల్లి అప్పలరాజు, వార్డ్ మెంబర్ టీ శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు వెంకటప్పారావు, యూత్ నాయకులు సకురు కోటేశ్వరరావు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, విస్సు, కార్తీక్,తాడి పనసారెడ్డి, ఫోటో కోటి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఐదు పాఠశాలలో ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో శనివారం నిర్వహించిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో ఐదు పాఠశాల ఎన్నికలు పూర్తికాగా కోరం లేక బొమ్మ వరం ప్రాథమిక పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక వాయిదా పడిందని ఎంఈఓ తలుపులు తెలిపారు. ఈనెల 17న మండలంలో 71 పాఠశాల కుగాను 65 పాఠశాలలో మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు పూర్తి అయిన విషయం తెలిసిందే. వమ్మవరం, సాయి నగర్, గుడ్డివ కసిరెడ్డి పాలెం, మరు పాక ప్రాథమిక పాఠశాల, మరుపాక మోడల్ స్కూల్ కమిటీ ఎన్నికలు వివిధ వివిధ కారణాలవల్ల నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి శనివారం ఈ పాఠశాలలో ఎన్నికలు నిర్వహించగా వమ్మవరం పాఠశాలలో కోరం లేక ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి. మిగిలిన ఐదు పాఠశాలలో కమిటీలు ఎన్నిక ప్రక్రియ ముగిసింది.

వినాయక ఉత్సవాలకు ముహూర్తపు రాట

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని వేములవలస గ్రామంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే వినాయక చవితి ఉత్సవాలకు స్థానిక పంచాయతీ సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ముహూర్తపు రాట వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అంతా ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి అన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత చేకూర్తుందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కోరాడ మహేష్, బోద అప్పలరాజు, కోరాడ గణేష్, కోరాడ కిరణ్ కుమార్, పతివాడ సంతోష్, పతివాడ హేమంత్ కుమార్,బోద వినయ్ కుమార్, చందక గణేష్, వడ్ల బాలు, పతివాడ రాజు, పాలూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఆదర్శప్రాయుడు ఎంఈఓ చిట్టిబాబు

విశాలాంధ్ర - కశింకోట: ప్రతి ఒక్క ఉద్యోగికి ఆదర్శప్రాయుడు కశింకోట ఎంఈఓ 1 కొట్నాల చిట్టిబాబు అని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కొనియాడారు. ఎంఈఓ చిట్టిబాబు పదవీ విరమణ సందర్భంగా శనివారం కశింకోటలో స్టేట్ బ్యాంకు మేడపైగల ఫంక్షన్ హాల్ లో మండల ఉపాధ్యాయ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ అభినందన సభలో ఎమ్మెల్సీ రఘువర్మ ఏపీటీఎఫ్ పూర్వపు కార్యదర్శి పాల్గొని

మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత గా, ఆదర్శప్రాయంగా తన విధులు నిర్వహించారని అన్నారు. ఎంఈఓ చిట్టిబాబు ఎక్కడ పనిచేసిన అందరిలో మంచి పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా చెప్పారు అనంతరం ఉపాధ్యాయ సంఘం నేతలు, ఎమ్మెల్సీ రఘువర్మ ఎంఈఓ చిట్టిబాబు దంపతులకు గజమాలవేసి సాలువ కప్పి జ్ఞాపక అందజేసి ఘనంగా సత్కరించారు. కశింకోట ఎంఈఓ-2 కేఎస్ న్ మూర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు నే మాల రమణ, కే సూర్యనారాయణ, రమేష్ రావు, పల్ల బాబ్జి, డీఎస్ మల్లేశ్వరరావు, శివప్రసాద్, కాయల శ్రీను, స్వర్ణకుమారి, ఆచంట రవి, పిఎం అప్పారావు, ఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసులను కాంప్లెక్స్ వరకు కొనసాగించాలి

విశాలాంధ్ర - పరవాడ: వాడచీపురుపల్లి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకూ నడిచే బస్సులను కొనసాగించాలని పలు పంచాయతీల నేతలు, విద్యార్థులు ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ మేరకు మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, సర్పంచ్ శివలంక లక్ష్మి, ఉపసర్పంచ్ కూండ్రపు శ్రీను, నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య తదితరులు కూర్మన్నపాలెం డిపో మేనేజర్ చటర్జిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. సర్వీసు లేదన్న నెపంతో కాంప్లెక్స్ కు వెళ్లే బస్సులను గాజువాక సింధియా వరకే పరిమితం చేయడం

తగదని, దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజరుకి వివరించారు. స్పందించిన ఆయన ఆదివారం నుంచి సర్వీసులను పెంచడంతో పాటు ప్రజల అవసరాలు రీత్యా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కూడా బస్సులు నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌతమ్, కొమ్మోజు రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల పని సర్దుబాటుపై ఎస్జిటిల కౌన్సిలింగ్

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని పలు పాఠశాలలో పాఠ్యాంశాల బోధన కొరకు పని సర్దుబాటు పై స్పెషల్ గ్రేడ్ ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. శనివారం మండల

విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఇఓ పి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిలింగ్ కు పలువురు ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. వారిని ప్రభుత్వ నిబంధన ప్రకారం గా మండలంలో గల పాఠశాలకు విధులు నిర్వహణకు సర్దుబాటు చేసినట్లు డిప్యూటీ డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ రమేష్ సీనియర్ ఉపాధ్యాయుడు కర్రీ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ మూర్తికి సన్మానం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల విద్యాశాఖ అధికారి 2 పనిచేస్తున్న ఏఎస్ఎన్ఏ మూర్తిని సన్మానించారు. పదవి విరమణ సందర్భంగా మండలంలో ధర్మవరం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంఈఓ మూర్తి గురించి పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో తనదైన శైలిలో మంచి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఆయనదని అన్నారు. అదేవిధంగా ఎక్కువ కాలం పని చేసిన ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ

విద్యార్థులు ఆధ్వర్యంలో తనను సన్మానించడం ఎంతో గర్వంగా ఉందని ఎంఈఓ మూర్తి అన్నారు .ఇంతకాలం మండలంలో తనకు సహకరించిన ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూర్తిని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని వెంకట లక్ష్మమ్మ, విజయనగరం విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ లు చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కర్రీ ధర్మారావు గోపీనాథ్ మండల టిడిపి అమలకంటి అబద్ధం,టిడిపి నాయకులు ఎన్. వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, పల్లెల బుజ్జి, అల్లు నరసింహమూర్తి ,నిర్వాహకులు సియ్యాదుల సూర్యనారాయణ, సుంకర శ్రీను, బండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అల్పపీడన ప్రభావంతో భారీ వర్షం

విశాలాంధ్ర - యస్. రాయవరం : బంగాళాఖాతంలో ఏర్పడింది ప్రభావంతో భారీ వర్షం కురిసింది. శనివారం మండలంలో పలు గ్రామాల్లోని భారీ వర్షం కురవడంతో రోడ్లపై నీరు ప్రవహించింది. భారీ

వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు శనివారం సెలవు ఇవ్వడం జరిగింది. వర్షాలు నేపథ్యంలో తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

విద్యార్థినిని వేధిస్తున్న డైట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: ఏడాది కాలంగా విద్యార్థిని ని ఇబ్బంది పెడుతున్న దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళిని ఉద్యోగం నుండి తొలగించాలి కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ రమణ డిమాండ్ చేశారు . ఒక చదువు చెప్పే అధ్యాపకుడు ఇలా చేస్తే విద్యార్థుల పరిస్థితి ఎంత దయాని పరిస్థితిలో ఉంటుందని అని అన్నారు . ఇంటి దగ్గర ఉన్న తల్లిదండ్రులు విద్యార్థులకు మంచి చదువు నేర్పిస్తారని కళాశాలకు పంపిస్తే విద్యార్థులను పక్కకు పిలిచి ముద్దులు అడుగుతూ, నచ్చినట్టుగా మాట్లాడుతూ విద్యార్థిని ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు . ఇప్పటికే ఎంతోమంది మహిళలు అత్యాచారాలు గురవుతున్నారని గుర్తు చేశారు . అలాంటిది సంవత్సరం పాటుగా ఒక అమ్మాయిని ఇబ్బంది పెడుతూ బయటికి చెప్తే మీ మీరు చదవట్లేదని ఇతరులతో కారణాలు ద్వారా భయపెడుతూ తల్లిదండ్రులకు చెప్తానని బెదిరిస్తున్న ఇలాంటి ఉపాధ్యాయుడిని ఏం చేయాలని ప్రశ్నించారు .ఇప్పటికైనా ఇలాంటి ఉపాధ్యాయులని అలానే విద్యార్థునులను ఇబ్బంది పెట్టే ఎలాంటి వారి పైన అయినా కఠినమైన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి వేధింపులు తగ్గుతాయని అన్నారు . ఇప్పటికే ఎంతోమంది విద్యార్థులను ఇబ్బంది అల్లరి మూకలు చూసాము గాని ఉపాధ్యాయుడు ముసుగులో ఉంటూ విద్యార్థునులను ఇబ్బంది పెడుతున్న ఉపాధ్యాయుని ఇప్పుడే

చూస్తున్నానని అన్నారు . విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే ఇలా చేస్తే సమాజం ఎలా బాగుపడుతుందని ప్రశ్నించారు. సమాజంలో ఎన్నో అత్యాచారాలు జరుగుతున్న , ఉపాధ్యాయుడై ధైర్యం చెప్పాల్సిన పోయి ఉపాధ్యాయుడు తప్పు చేస్తే విద్యార్థులకు నచ్చ చెప్పేవాడు ఎవరని అడిగారు . ఇప్పటికైనా ఈ ఉపాధ్యాయుడిపై కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి విద్యార్థులకు న్యాయం చేసి, ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకూడదని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అర్జున్, శివాజీ పాల్గొన్నారు

సమావేశమైన సుఫల జాగృతి రైతు ఉత్పత్తిదారుల సంఘం

విశాలాంధ్ర - చోడవరం: సుఫల జాగృతి రైతు ఉత్పత్తి దారుల సంఘం 7వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని అడ్డూరు గ్రామంలో సమావేశమయ్యారు. నియమానుసారం సర్వ సభ్య సమావేశాన్ని అనకాపల్లి జిల్లా సుఫల జాగృతి ఎఫ్.పి.ఓ కార్యాలయంలో సంస్థ చైర్మన్ శ్రీ నాగిరెడ్డి చిన్నకాసులు గారి అధ్యక్షతన నిర్వహించారు. సుఫల జాగృతి రైతు ఉత్పద్దారుల సంఘం అనే వ్యవస్థ రైతుల చే రైతుల కొరకు, రైతు ఉత్పత్తిద్దారుల సంఘం గా సహకార సంఘాల చట్టం 1995 పరిధిలో 2017 ఆగస్టులో రిజిస్ట్రేషన్ నెం.ఏ.ఎం.సి/వి .ఎస్.పి/డి.ఓ.సీ/2017 /4339 తో విశాఖపట్నంలో రిజిస్టర్ కాబడినదని తెలిపారు. స్వయం ప్రతిపత్తితో, సంఘ రైతు సభ్యులకు వివిధ వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, వారి అభ్యున్నతికి కృషి చేస్తూ నేటికి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని తెలియజేసారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సొసైటీ 60 లక్షల వరకు టర్నోవర్ చేసిందని అనకాపల్లి జిల్లా చోడవరం మండలం కేంద్రంగా 08 గ్రామాల నుండి 653 మంది వాటాదారులైన రైతు సభ్యులతో రూ. 25,34,963/- షేరు ధనం కలిగి యున్నది అని వెల్లడించారు. సభకు విశిష్ట అతిథిగా హాజరైన అనకాపల్లి జిల్లా డి.హెచ్.ఓ. జి.ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై సొసైటీ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. 2047 నాటికి మన భారత ప్రధాని, మన రాష్ట్ర ముఖ్య మంత్రి లక్ష్యం ప్రకారం" వికసిత ఆంధ్రప్రదేశ్ " లక్ష్యాన్ని సాధించే దిశగా ఉద్యాన శాఖ ద్వారా రైతులు ఉద్యాన పంటల

సాగుతో అధిక ఆదాయం పొందేలా ప్రణాళికలు చేస్తున్నదని, వివిధ ప్రభుత్వ పథకాల గురించి రైతు సభ్యులకు వివరించారు. జాగృతి ఎం.డి. కందర్ప సుజాత మాట్లాడుతూ ఎఫ్.పి.ఓ ద్వారా విలువ ఆధారిత వస్తువుల తయారీ, విక్రయాలుతో రైతు సంఘాలు అధిక ఆదాయం పొందగలరని తెలిపారు. భాను పుష్ప లీలావతి, ఉద్యానశాఖద్వారా రైతులకు లబ్ది చేకూరే వివిధ పథకాలను తెలియజేశారు. వార్షిక నివేదికను కంపెని సి.ఈ.ఓ. అరుణ కుమారి చదివి వినిపించారు. అగ్రి కన్సల్టెంట్ వి రెడ్డినాయుడు రైతులకు సస్య రక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన పాలకవర్గ ఎన్నికలలో తిరిగి అదే పాలకవర్గం కొనసాగాలని సభ్యులు తీర్మానించారు. అనంతరం జాగృతి కన్సల్టెంట్ వి.వి సుబ్రహ్మణ్యం వందన సమర్పణ తో సమావేశాన్ని ముగించారు.

జివిఎంసిలో ప్రతిరోజు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జివిఎంసి నందు ఇకపై నిత్యం ప్రజా సమస్యలను స్వీకరించేందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల హెల్ప్ డెస్క్ ను ఆధునీకరించి జీవీఎంసీ కమిషనర్ వి.సంపత్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ విశాఖ నగర ప్రజలకు కల్పించు మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమ పథకాలు లో కలుగు ఇబ్బందులు/అంతరాయాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జివిఎంసి నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ -) హెల్ప్ డెస్క్ నందు విశాఖ నగర ప్రజలు ప్రతి సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు వ్రాత పూర్వకముగా అర్జీలు/ఫిర్యాదులు/సలహాలు నమోదు చేసుకొని, తదుపరి జివిఎంసి సమావేశ మందిరంలో అందుబాటులో ఉన్న జివిఎంసి ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుచున్నదన్నారు.

జివిఎంసి కి అధిక సంఖ్యలో ప్రజా సమస్యలపై అర్జీలు/ఫిర్యాదులు వస్తున్నందున ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరించుటకు గానూ జీవీఎంసీ హెల్ప్ డెస్క్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నందు 5 కౌంటర్లను నూతనంగా ఏర్పాటు చేయడమైనదన్నారు. అన్ని పని దినాలలో కూడా (ప్రభుత్వ సెలవులలో కాకుండా) ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ప్రజల నుండి అర్జీలు/ ఫిర్యాదులు/సలహాలు వ్రాత పూర్వకముగా ఇకపై ఈ కౌంటర్ల నందు స్వీకరించబడతాయన్నారు.

కౌంటర్ల వివరాలు:

కౌంటర్ నెం.1: యు.సి.డి. విభాగం: సామాజిక ఫించన్లు, సంక్షేమ పథకాలు, ఇండ్లు, పట్టాల లబ్ది, ఎస్.హెచ్.జి. బ్యాంకు లింకేజీ లో కలుగు ఇబ్బందులు తదితర అంశాలు.

కౌంటర్ నెం.2: ఇంజినీరింగు విభాగం: వీధులు, రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాల కల్పన/ మరమ్మతులు, త్రాగునీరు సరఫరా, పార్కులు, స్మశాన వాటికలలో కలుగు ఇబ్బందులు/ అంతరాయాలు తదితర అంశాలు.

కౌంటర్ నెం.3: టౌన్ ప్లానింగ్ (పట్టణ ప్రణాళిక విభాగం): భవన నిర్మాణాల అనుమతులు, అక్రమ, అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్లు, ఫుట్ పాత్ ల ఆక్రమణలు, అనధికార హోర్డింగులు, ప్రకటన బోర్డులు తదితర అంశాలు.

కౌంటర్ నెం.4: రెవెన్యూ విభాగం: కొత్తగా ఇంటి పన్నులు, నీటి పన్నుల విధింపులు, ఇంటి పన్ను పేరు మార్పులు/సవరణలు, మార్కెట్లు, పార్కింగ్ ఆశీలులు, షాపులు, వాణిజ్య సముదాయాల

లీజులు తదితర అంశాలు.

కౌంటర్ నెం.5: ప్రజారోగ్య విభాగం (పబ్లిక్ హెల్త్) మరియు ఇతర విభాగాలు: వీధులు, కాలువలు, రోడ్లు పరిశుభ్రం చేయకపోయినా, నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ జరగకపోయినా, వీధి కుక్కలు, పందుల సంచరణతో ఇబ్బందులు తదితర అంశాలు.

ఈ హెల్ప్ డెస్క్ నందు ప్రజలు సమర్పించిన అర్జీలు/ఫిర్యాదులు/ సలహాలకు సంబంధించిన పత్రాలు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్-%ూ+=ా%) వెబ్సైట్ నందు నమోదు జరిగి, ఆయా సమస్యల పరిష్కారం కొరకు వెంటనే నేరుగా సంబంధిత విభాగపు అధికారి వారి వద్దకు చేరుతాయని, తదుపరి సంబంధిత విభాగం ద్వారా ఆయా సమస్యల పరిష్కారంపై ప్రజలకు సమాచారం మరలా తిరిగి చేరుతుందన్నారు. జివిఎంసి కమీషనరు వారికి సమర్పించవలసిన అర్జీలు/ ఫిర్యాదులు కూడా ఈ కౌంటర్ల నందు సమర్పించవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కమీషనరు తెలిపారు. ఇతర సమాచారం కొరకు జివిఎంసి టోల్ ఫ్రీ నెం.1800 4250 0009 నందు సంప్రదించవచ్చునని కమీషనరు తెలిపారు.

నగరంలో 26 మంది సీఐల బదిలీ

విశాలాంధ్ర విశాఖ క్రైమ్ : విశాఖ పోలీసు కమిషనరేట్ పరిధిలో 26 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్ లకు బదిలీ అయింది.ఇందులో 12 మందిని విశాఖ రేంజ్ కు సరెండర్ చేశారు. మిగిలిన వారిని బదిలీ చేశారు.ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.నాల్గవ పట్టణ సీఐ విజయ్ కుమార్, ఎంవీపీ సిఐ సంజీవరావు, ద్వారక సబ్ డివిజన్ సిఐ శ్రీనివాస రావు,ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్-1 సీఐ రేవతమ్మ తదితరులను విశాఖ రేంజ్ కు సరెండర్ చేశారు.ఇవాళ బదిలీ అయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ల జాబితా ఇలా ఉంది.

1,ఎస్ విజయ్ కుమార్ (ఫోర్త్ టౌన్ లా అండ్ ఆర్డర్) విశాఖ రేంజ్ కి సరెండర్

2, చోల్లంగి వెంకట్రావు (మహిళా పోలీస్ స్టేషన్ ,శ్రీకాకుళం) ఫోర్త్ టౌన్ లా అండ్ ఆర్డర్

3, జి.సంజీవ రావు (ఎంవిపి లా అండ్ ఆర్డర్) విశాఖ రేంజ్ కి సరెండర్

4,జే.మురళి(డిసిఆర్బి, విజయనగరం) ఎంవిపి లా అండ్ ఆర్డర్

5,సి.హెచ్.శ్రీనివాసరావు (ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్) విశాఖ రేంజ్ కి సరెండర్

6,డి.బంగారు పాప (డిటిసి పార్వతీపురం మన్యం) ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్

7,ఎల్.రేవతమ్మ (ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్ 1) విశాఖ రేంజ్ కి సరెండర్

8, మద్దు శ్రీను (వి ఆర్ విశాఖ రేంజ్) ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్ 1

9,ఎస్.ఆదం (ఈస్ట్ క్రైమ్ సబ్ డివిజన్) విశాఖ రేంజ్ కి సరెండర్

10,సి.హెచ్.రాజుల నాయిడు (వి ఆర్ విశాఖ రేంజ్) ఈస్ట్ క్రైమ్ సబ్ డివిజన్

11,జి.రాంబాబు (నార్త్ క్రైమ్ సబ్ డివిజన్) విశాఖ రేంజ్ కి సరెండర్

12,బి.సత్య శివ ప్రకాష్ (పి.టి.సి.విజయనగరం) నార్త్ క్రైమ్ సబ్ డివిజన్

13,ఏ.దాశరధి (హార్బర్ లా అండ్ ఆర్డర్) కంచరపాలెం ట్రాఫిక్

14,సిహెచ్.సింహాద్రినాయుడు(సి.ఎస్.బి.4, ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్) హార్బర్ లా అండ్ ఆర్డర్

15,గొల్లు అర్జున (విశాఖ రేంజ్ 2) సి.ఎస్.బి.4, ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్

16,వి.వి.సి.ఎం.ఎర్రం నాయిడు (దువ్వాడ లా అండ్ ఆర్డర్) విశాఖ రేంజ్ కి సరెండర్

17,కూస మల్లేస్వరావ్ (టాస్క్ ఫోర్స్ జోన్ 1) దువ్వాడ లా అండ్ ఆర్డర్

18,అమిటి ప్రసాద రావు (కంచరపాలెం ట్రాఫిక్) విశాఖ రేంజ్ కి సరెండర్

19,వి.చక్రధరరావ్ (ఎయిర్ పోర్టు లా అండ్ ఆర్డర్) విశాఖ రేంజ్ కి సరెండర్

20,వై.కే.కిషోర్ కుమార్ (వి ఆర్ విశాఖ రేంజ్) ఎయిర్ పోర్టు లా అండ్ ఆర్డర్

21,గుబ్బల శ్రీనివాసరావు (సైబర్ క్రైమ్ జోన్ 2) విశాఖ రేంజ్ కి సరెండర్

22,బొబ్బిలి ఎం.డి.ప్రసాద్ (డి.సి.ఆర్.బి, పార్వతీపురం,మన్యం) సైబర్ క్రైమ్ జోన్ 2

23,టి.కళ్యాణి (మహిళా పోలీస్ స్టేషన్ జోన్ 1) విశాఖ రేంజ్ కి సరెండర్

24,జి.నిర్మల (డి.టి.సి, శ్రీకాకుళం) మహిళా పోలీస్ స్టేషన్ జోన్ 1

25,ఎల్.భాస్కరరావ్ (సి.ఎస్.బి 1 విశాఖ రేంజ్ కి సరెండర్

26,పి.పైడయ్య (వి ఆర్ విశాఖ రేంజ్) సి.ఎస్.బి 1